

## వ్యవసాయరంగంలో మార్పు

పాత వ్యవసాయ విధానాలకు, ఆధునిక వ్యవసాయ వాణిజ్యానికి మధ్య వారధిగా 'గ్రామ్ శ్రీ అగ్రి సర్వీసెస్' నిలుస్తున్నది. బీహార్‌లో వ్యవసాయ సమాజాన్ని సాధికారత దిశగా నడుపుతున్నది. ఇక్కడ గ్రామ్ అగ్రి బిజినెస్ సెంటర్లు శిక్షణ కేంద్రాలుగా ఉన్నాయి. రైతులకు అవసరమైన వ్యవసాయ సూచనలను, సలహాలను అందిస్తున్నాయి. డిజిటల్ ప్లాట్‌ఫాంల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన మార్కెటింగ్ విషయాలపైన అవగాహన పెంచుతున్నాయి. సెంట్రల్ వేర్ హౌసింగ్ సౌకర్యాలను కూడా కల్పిస్తున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో మైక్రో బిజినెస్ సెంటర్లను ప్రారంభించాలని ఈ స్టార్టప్ ఆలోచిస్తున్నది. అలాగే ఝార్ఖండ్, ఉత్తరప్రదేశ్, అసోం, అరుణాచలప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో కూడా సంస్థను విస్తరించాలని సంస్థ వ్యవస్థాపకురాలు ఆస్తాసింగ్ భావిస్తున్నారు.

• **ఆస్తా సింగ్,**
ఫౌండర్, సీఈఓ, గ్రామ్ శ్రీ అగ్రి సర్వీసెస్)

## ఈ కామర్స్ రంగంలో వినూత్న పంథా

చిన్నప్పటి నుంచి అభిషేక్ చంద్రకు వినూత్నంగా ఆలోచించడం అలవాటు. తన తోటివాళ్లంతా కాలేజీలో ఉన్నత చదువులు చదవటానికి వెళితే, అతను కంపెనీల ఏర్పాటులో బిజీగా ఉండేవాడు. స్టార్టప్‌ల కాలం ప్రారంభంకాక మునుపే అతను ఆ దారిలో ప్రవేశించాడు. మొబిక్విక్‌ని సాధారణ స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేర్చటంలో కీలక పాత్ర పోషించాడు. మార్కెటింగ్, సేల్స్, రెవెన్యూలలో రాణించేలా చూశాడు. వ్యాపారులకు వాలెట్ సదుపాయాన్ని ప్రవేశపెట్టిన మొట్టమొదటి సంస్థ మొబిక్విక్ అనేది తెలిసిందే. అప్పటికి అభిషేక్ వయసు 23 ఏళ్లు. హెల్త్ టెక్ కంపెనీ డాక్విటీ రెవెన్యూ పెంచటంలోనూ కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం గోక్విక్ కంపెనీ సీఈఓగా ఈ కంపెనీని లాభాల పరుగులు పెట్టిస్తున్నాడు. 10 వేలకు పైగా బ్రాండ్లు ఈ సేవలను పొందుతున్నాయి. 39 నెలల కాలంలోనే ఇ-కామర్స్ విభాగంలో మార్కెట్ బేస్‌ను 2వేల బ్రాండ్ల స్థాయికి చేర్చాడు.



• **అభిషేక్ చంద్ర,** చీఫ్ రెవిన్యూ ఆఫీసర్, గోక్విక్

## డెయిరీ వ్యాపారంలో కొత్తపుంతలు

డెయిరీ వ్యాపారంలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించటమే కాదు. ఎప్పటికప్పుడు కొత్త ఆవిష్కరణలతో కొత్తపుంతలు తొక్కుతున్నది పరాగ్ మిల్క్ ఫుడ్స్ సంస్థ. ఏడాదికి పది శాతం లాభాలతో దూసుకుపోతున్నది. ముందు త్రైమాసికంతో పోలిస్తే ఈ త్రైమాసికంలో నెయ్యి విభాగంలో 13 శాతం, చీజ్ సెగ్మెంట్‌లో 15 శాతం లాభాలు వచ్చాయి. అలాగే కొత్త ఉత్పత్తుల విభాగం 51 శాతం పురోగతి సాధించింది. గత ఏడాది ఇదే క్వార్టర్‌లో మొత్తం ఆదాయం రూ.750 కోట్లు ఉంటే, అది ఈ ఏడాది అది రూ.758 కోట్లుగా నమోదైంది. ఇన్నొవేషన్ మా డీఎన్ఏ అంటున్నారు ఈ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అక్షాలి షా. దేశీయంగా, విదేశాల్లోనూ రిటైల్ అవుట్‌లెట్లను ఐదు లక్షల నుంచి పదిహేను లక్షలకు పెంచాలని చూస్తున్నారు. ఈ సంస్థ కొత్తగా ప్రారంభించిన కాజు కట్లీ, కేసరి పేడాకు మంచి డిమాండ్ ఉంది. రాబోయే రోజుల్లో పరాగ్ సంస్థ ఈ రంగంలో ఒక చరిత్రను సృష్టించనుంది.

• **అక్షాలి షా,**
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,
పరాగ్ మిల్క్ ఫుడ్స్



## ఏఐ ఆధారిత మొబైల్ అడ్వర్టయిజింగ్

గ్లోబల్ మీడియా అనేది మొబైల్ ఫోన్ అడ్వర్టయిజింగ్ కంపెనీ. గేమ్స్, కస్టమర్ల వయసు, ఆసక్తుల ఆధారంగా ఇందులో సేవలు ఉంటాయి. ఏఐ ఆధారిత అల్గారిదమ్స్, యాప్‌లను ఉపయోగిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు భవేశ్ తల్రేజా చెబుతున్నాడు. దీనివల్ల పెట్టిన పెట్టుబడికి తగినన్ని లాభాలు రాబట్టటం సులువవుతున్నదని ఆయన అంటున్నాడు. త్వరలోనే రష్యా, బ్రెజిల్ దేశాలకు తమ వ్యాపారం విస్తరించనున్నారు. యూరప్‌లో కూడా కొత్త అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నారు. అడ్వర్టయిజింగ్, ఈ కామర్స్, యుటిలిటీ తదితర రంగాల్లో సేవలు అందిస్తున్నది.



• **భవేశ్ తల్రేజా,** ఫౌండర్ సీఈఓ, గ్లోబల్ మీడియా

## యూట్యూబ్ గేమ్స్‌పై పట్టు

యూట్యూబ్ అనేది సమాచారం, ఎంటర్టైన్‌మెంట్.. ఇన్ఫోటైన్‌మెంటుకి మాత్రమే పరిమితం కాదు. ఆయా బ్రాండ్లు కస్టమర్లతో అనుసంధానం కావడానికీ దోహదం చేస్తుంది. అంతర్జాతీయంగా ఎక్కువమంది వీక్షించే అతిపెద్ద వేదిక యూట్యూబ్. దాంతో ప్రేక్షకుల ఆసక్తుల ఆధారంగా కార్యక్రమాలను రూపొందించటం అనేది ఇందులో కీలకం అంటున్నారు గూగుల్ ఇండియాలో గ్లోబల్ సొల్యూషన్ అసోసియేట్ లీడ్‌గా ఉన్న అంకిత. ట్యుటోరియల్స్ నుంచి వ్లాగ్స్ వరకూ ప్రయోగాలు చేయటం ద్వారా బ్రాండ్లు ప్రేక్షకులతో అనుసంధానాన్ని పెంచుకోగలుగుతాయని ఆమె చెబుతున్నారు. గూగుల్ ట్రెండ్స్ వంటి టూల్స్‌ని ఉపయోగించుకోమని ఆమె సలహా ఇస్తున్నారు. ఆడియన్స్ సక్రమంగా అర్థం చేసుకోగలిగితేనే డిజిటల్ మార్కెటింగ్‌లో రాణిస్తామన్నది ఆమె సూచన.



• **అంకిత సురేశ్ బాప్నా,**
గ్లోబల్ సొల్యూషన్స్
అసోసియేట్ లీడ్ గూగుల్ ఇండియా